ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

**14నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం**

➤ 5వ పేజిలో..


TUESDAY 11TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 221 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 11 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 221 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



హైదరాబాద్,నవంబర్10(అక్షరం న్యూస్) మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు

➤ మిగతా 2వ పేజిలో..

## అందెశ్రీమృతికి మంత్రుల సంతాపం

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు**

హైదరాబాద్,నవంబర్10 ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ


➤ మిగతా 2వ పేజిలో..



# ఢిల్లీలో భారీ పేలుడు

- ఎర్రకోట సమీపంలో పేలిన కారు
- 9 మంది మృతి 24 మందికి గాయాలు
- ముగ్గురు విషమం.. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం
- ఛిద్రమైన శరీరభాగాలతో ఘటనాస్థలి వద్ద భీతావహ దృశ్యాలు
- పేలుడు ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న పలు వాహనాలు, దుకాణాలు
- పేలుడు సమయంలో కారులో ఉన్న ముగ్గురి మృతి
- ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా
- ఘటనాస్థలికి హోం మంత్రి షా
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ
- ఉగ్రకుట్ర కోణంలోనూ ఎన్ఐఏ దర్యాప్తు
- కారు కదలికలపై వివరాల కోసం సీసీటీవీ కెమెరాల జల్లెడ

➤ 2వ పేజిలో..




# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది**

**డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ**

హైదరాబాద్,నవంబర్10(అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల

➤ మిగతా 2వ పేజిలో..

## బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?



## జూబ్లీహిల్స్ మనదే!

- అయినా ఈ ఒక్కరోజు అప్రమత్తంగా ఉందాం
- ఓటింగ్ శాతం పెరిగేలా చూడండి
- పోలింగ్ అయ్యేదాకా అందుబాటులో ఉండండి
- మంత్రులతో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో సీఎం

హైదరాబాద్, నవంబరు 10(అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ బీఆర్ఎస్ బలహీనపడిందని సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్ర మంత్రులతో అన్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం ఖాయమని చెప్పారు. అయినా పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఆయా మంత్రులు తాము ఇన్‌చార్జులుగా ఉన్న డివిజన్ల నాయకులకు మంగళవారం మొత్తం అందుబాటులో ఉండాలని, ఏవైనా

➤ మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

- ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,నవంబర్ 10** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చల విడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా

➤ మిగతా 2వ పేజిలో..

## గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ**

**హైదరాబాద్, నవంబర్ 10 :** గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను టీజీపీఎస్సీ పరిశీలించనుంది. మంగళవారం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనుంది. ఈ పక్రియ నవంబర్ 26 వరకు కొనసాగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీశీలన జరుగనుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకురావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ ఇప్పటికే లిలిలి.బిణూబఞ.ణనీల.తిని వెబ్‌సైట్‌లో ఉంచింది. వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ షెడ్యూల్‌లో హాజరు కావాలనే పూర్తి వివరాలను అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రియాంక వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని సూచించారు. కాగా, కమిషన్ పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్

➤ మిగతా 2వ పేజిలో..

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

**24 క్యారెట్ల బంగారం ధర 1, 23, 220కి చేరిక**



**హైదరాబాద్, నవంబర్10 :** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగింది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది. ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి

➤ మిగతా 2వ పేజిలో..

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,** శంషాబాద్ విమానాశ్రయం మాదిరి గా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దు తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుది ద్దుకోబో తోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను

➤ మిగతా 2వ పేజిలో..

# మాయమైన మనిషి అందెశ్రీ

➢ మొదటి పేజి తరువాయి

లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అందెశ్రీమృతికి మంత్రుల సంతాపం

➢ మొదటి పేజి తరువాయి

ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు. అందెశ్రీ పాటతో తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెబుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైనదని ఉద్ఘాటించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ మనదే!

సమస్యలు తలెత్తితే పరిష్కరించాలని నిర్దేశించారు. సోమవారం ఉదయం అందుబాటులో ఉన్న మంత్రులతో తన నివాసంలో ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఉప ఎన్నికలో పార్టీ పరిస్థితిపై డివిజన్ల వారీగా సమీక్షించారు. పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి సూచించారు. ఉదయమే కాంగ్రెస్ కార్యకర్తలు, సానుభూతి పరులతో ఓట్లు వేయించడం పూర్తి చేయాలని, ఓటర్లను పోలింగ్ కేంద్రం వరకూ బాధ్యులు తీసుకువచ్చేలా చూసుకోవాలని అన్నారు. పోలింగ్ శాతం పెరిగితే కాంగ్రెస్ పార్టీ మెజారిటీ పెరుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రులతోపాటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

➢ మొదటి పేజి తరువాయి

కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

## ఢిల్లీలో భారీ పేలుడు

న్యూఢిల్లీ, నవంబరు 10:(అక్షరం న్యూస్)

దేశ రాజధాని ఢిల్లీ.. భారీ పేలుడుతో దద్దరిల్లింది! దేశంలోని అత్యంత హై ప్రొఫైల్ ప్రాంతాల్లో ఒకటి.. పంద్రాగస్టునాడు దేశ ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగించే ఎర్రకోటకు సమీపంలో మెట్రోస్టేషన్ వద్ద సోమవారం సాయంత్రం దాదాపు 7 గంటల సమయంలో కారు పేలి 9 మంది మరణించగా.. 24 మంది తీవ్రంగా గాయపడ్డారు! క్షతగాత్రులను హుటాహుటిన ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని.. గాయపడ్డవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఢిల్లీకి కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణాలోని ఫరీదాబాద్‌లో 2900 కిలోల బాంబు తయారీ పదార్థాలను పట్టుకున్న రోజునే.. అదీ హరియాణా రిజిస్ట్రేషన్ నంబర్‌తో ఉన్న కారులో పేలుడు జరగడంతో.. దీని వెనుక ఉగ్ర కుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు, ఇతర కేంద్ర సంస్థల సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. పేలుడు ?తీవ్రతకు ఘటనాస్థలి వద్ద భీతావహ దృశ్యాలు కనిపించాయి. మృతదేహాలు ఛిద్రమై శరీర భాగాలు చెల్లాచెదురుగా రోడ్డుపైన, పక్కనే ఉన్న వాహనాలపైనా పడ్డాయి. పేలుడు ధాటికి.. చుట్టూ ఉన్న వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆరు కార్లు, రెండు ఈ-రిక్షాలు, ఒక ఆటో అగ్నికి ఆహుతైపోయాయి. మొత్తం 22 కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఘటనాస్థలికి సమీపంలోని పలు దుకాణాలు ధ్వంసమయ్యాయి. భవనాలు కంపించాయి. ఈ పేలుడు జరిగిన మూడు నిమిషాలకే అగ్నిమాపక శాఖకు ఫోన్ కాల్ వెళ్లింది. వెంటనే ఏడు యూనిట్ల అగ్నిమాపక సిబ్బంది 20 ఫైరింజన్లతో అక్కడికి చేరుకుని మంటలార్పేందుకు రంగంలోకి దిగి.. 7.29 గంటలకల్లా.. అంటే పేలుడు జరిగిన 40 నిమిషాల్లోనే మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ పేలుడుకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని ఢిల్లీ పోలీసు కమిషనర్ సతీశ్ గోల్చా వెల్లడించారు. "సాయంత్రం 6.52 గంటలకు.. రెడ్‌ఫోర్ట్ మెట్రోస్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ పడడంతో నిదానంగా వచ్చిన ఒక కారు అక్కడ ఆగీ ఆగగానే పేలిపోయింది.

ఆ సమయంలో ఆ కారులో ప్రయాణికులున్నారు. పేలుడు ధాటికి దాని చుట్టుపక్కలున్న వాహనాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి" అని ఆయన తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసు బలగాలతోపాటు.. జాతీయ దర్యాప్తు సంస్థ, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్, సీఆర్పీఎఫ్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సహా పలు ఏజెన్సీల అధికారులు అక్కడికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్టు వివరించారు. పరిస్థితిని అనుక్షణం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు తెలుపుతున్నట్టు వెల్లడించారు. పేలిపోయిన కారులో ముగ్గురు ఉన్నట్టు మరో సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. "పేలుడు జరిగిన చోట ఎలాంటి గుంతా పడలేదు. పేలుడు ధాటికి గాయపడ్డవారి శరీరాల్లో ఎలాంటి పెల్లెట్లూ కనిపించలేదు. బాంబు పేలుడు అయితే ఇలా జరగడం అసాధారణం. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం" అని ఆయన వివరించారు. అందులో భాగంగా.. ఆ కారు ఏయే ప్రాంతాల్లో తిరిగిందో తెలుసుకోవడానికి నగరంలోని అన్ని సీసీటీవీ కెమెరాలనూ జల్లెడపడుతున్నారు. పేలుడుకు ముందు ఏదైనా అనుమానాస్పదంగా కనిపించిందా? అని స్థానికులను, ప్రత్యక్షసాక్షులను ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో పేలుడుకు ముందు నమోదైన ఫోన్‌కాల్స్ డేటాను విశ్లేషిస్తున్నారు.

### కారెవరిది?

హరియాణా రిజిస్ట్రేషన్‌తో ఉన్న హ్యూందాయ్ ఐ20 కారులో పేలుడు జరిగినట్టు పోలీసులు తెలిపారు. ఈ కారు నదీం అనే వ్యక్తి పేరిట ఉన్నట్టు సమాచారం. కారు యజమానిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిజానికి ఈ కారును ఏడాదిన్నర క్రితం సలీం అనే వ్యక్తి.. దేవేంద్ర అనే వ్యక్తికి విక్రయించాడని సమాచారం. గురుగ్రామ్ పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా.. దేవేంద్ర ఆ తర్వాత ఆ కారును హరియాణాలోని అంబాలకు చెందిన వ్యక్తికి అమ్మినట్టు తెలిసింది.

### భయంతో పరుగులు..

"అంత పెద్ద భారీ పేలుడు శబ్దాన్ని మా జీవితంలో ఎప్పుడూ వినలేదు" అని ఘటనాస్థలికి సమీపంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు పలువురు తెలిపారు. "పేలుడు జరిగిన సమయంలో నేను నా దుకాణంలో ఉన్నాను. పేలుడు ధాటికి నా కుర్చీలోంచి కింద పడిపోయాను. వెంటనే లేచి బయటకు పరుగెత్తాను. చాలామంది ఆ సమయంలో తలోదిక్కుకూ పరుగులు తీయడం కనిపించింది" అని అక్కడి ఒక దుకాణదారు చెప్పారు. "నేను మా ఇంటి టెర్రస్ మీద ఉండగా.. పెద్ద పేలుడు శబ్దం వినిపించింది. చూస్తే దూరంగా అగ్ని జ్వాలలు. పేలుడు ధాటికి భవనాల కిటికీలు కదిలిపోయాయి" అని మరో ప్రత్యక్ష సాక్షి తెలిపారు. పేలుడు ఘటనతో ఢిల్లీని అనుకుని ఉన్న యూపీ జిల్లాల్లో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. మతపరంగా, ఇతరత్రా సున్నితమైన ప్రార్థన మందిరాలు, ఢిల్లీ సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేశారు.

### మా వాళ్లని చూడనివ్వట్లేదు..

ఈ పేలుడులో గాయపడ్డవారి కుటుంబసభ్యులు, బంధువులు.. విషయం తెలియగానే ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి చేరుకుని తమవారి కోసం ఆందోళనతో ఆరా తీశారు. గాయపడ్డ తమవారిని చూడ్డానికి ఆస్పత్రి సిబ్బంది తమను అనుమతించట్లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, పేలిన కారు కదలికల కోసం సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. ఆ కారు దరియాగంజ్ మార్కెట్ నుంచి బయల్దేరి సాయంత్రం 4 గంటల సమయానికి సునెహ్రీ మసీదు పార్కింగ్ ఏరియా వద్దకు చేరుకున్నట్టు గుర్తించారు. అనంతరం ఆ కారు మళ్లీ ఛత్తా రైల్‌చౌక్ వద్ద యూటర్న్ తీసుకుని.. లోయర్ సుభాష్ మార్గ్ దిశగా వెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. అక్కడ ఆ కారు సిగ్నల్ వద్దకు చేరుకుంటూ నెమ్మదించిందని.. అప్పుడు పేలుడు జరిగిందని ఓ అధికారి తెలిపారు. పేలుడు దెబ్బకు కారులో ఉన్న ముగ్గురూ ఛిద్రమైపోయారని తెలిపారు.

### పేలుడుకు కారణం ఇప్పుడే చెప్పలేం..

పేలుడు ఘటనపై కేంద్రం హోంమంత్రి అమిత్ షా ఢిల్లీ పోలీసు కమిషనర్‌తో, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, ఎన్ఐఏ చీఫ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పేలుడు ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పేలుడుకు కారణం ఏంటి అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. అనంతరం ఆయన ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అక్కణ్నుంచీ నేరుగా ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇక.. సోమవారం రాత్రి 12 గంటల సమయానికి.. మృతుల్లో.. అశోక్, అమర్ అనే ఇద్దరిని మాత్రమే పోలీసులు గుర్తించారు. మిగతా మృతదేహాలు ఎవరివో ఇంకా గుర్తించాల్సి ఉంది. ఈ పేలుడు తమ పనేనని ఇంతవరకూ ఏ ఉగ్రసంస్థా ప్రకటించలేదు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

మొదటిపేజీ తరువాయి...

మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

మొదటిపేజీ తరువాయి...

వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి పక్రియకు పరిగణించబడదని స్పష్టం చేశారు. వెరిఫికేషన్‌కు హాజరైన వారికి సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న పత్రాలు ఉంటే, వాటిని నవంబర్ 29 (రిజర్వ్ డే) సాయంత్రం 5 గంటల తర్వాత అంగీకరించబడవని వెల్లడించారు.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి...

ధర రూ. 1, 67, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 55, 000గా ఉంది. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు మిాక్షించుకోవాల్సి ఉంటుంది.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి...

జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేఖ్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.


## ఆస్పత్రికి తీసుకుని వచ్చేసరికే మృతి

అందెశ్రీ మరణంపై గాంధీ వైద్యుల వివరణ

హైదరాబాద్,నవంబర్10 కవి అందెశ్రీ రణపై గాంధీ వైద్యులు వివరణ ఇచ్చారు. అస్వస్థతకు గురైన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీని సోమవారం ఉదయం 7.20 గంటలకు గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యుడు సునీల్ కుమార్ తెలిపారు. అప్పటికే ఆయన గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. 'మా దగ్గరికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయి 5 లేదా 6 గంటలు అయినట్లు ఉంది. అందెశ్రీకి 15 సంవత్సరాలుగా రక్తపోటు ఉంది. దీనికి సంబంధించిన మందులను నెలరోజులుగా ఆయన వాడటం లేదని తెలిసింది. 3 రోజులుగా ఆయాసంతో బాధపడుతున్నారు. రాత్రి భోజనం చేశాక మామూలుగానే పడుకున్నారు. ఉదయం వెళ్లి చూస్తే కిందపడి ఉన్నారని కుటుంబ సభ్యులు చెప్పారని సునీల్ కుమార్ తెలిపారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్




పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -10 అక్షరం న్యూస్

2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.లిలిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.లిసీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు స్థానికుల వినతి



పెద్దపల్లి టౌన్ నవంబర్10 అక్షరం న్యూస్

పట్టణ మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్, రంగంపల్లి, విష్ణుపూర్ కాలనీ, ఆదర్శ్ నగర్ ప్రాంతాలకు చెందిన నివాసితులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి, తమ ప్రాంతంలోని మామిడి కుంట స్మశాన వాటికను వెంటనే అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లా కోర్టు వెనకాల, మామిడికుంట కట్ట వద్ద ఉన్న సర్వే నంబర్ 271 స్థలాన్ని గత 100 సంవత్సరాలుగా తాము స్మశాన వాటికగా వినియోగిస్తున్నామని స్థానికులు కలెక్టర్‌కు వివరించారు. ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు ధరణిలో కూడా స్మశాన వాటికగా మార్పు చేశారని, ఇది హిందూ స్మశాన వాటిక అని తెలిపారు. తమ తాతలు ముత్తాతల నుండి స్మశాన వాటికగా వినియోగించుకుంటున్నామని, ఈ స్మశాన వాటిక స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ప్రస్తుతం ఆ స్మశాన వాటికలో మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో భాగంగా స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం, అంత్యక్రియల నిర్వహణ కోసం గదులు,బోర్ సౌకర్యంతో కూడిన నీటి సరఫరా, వీధి లైట్ల సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ను కోరారు. గతంలో కూడా ఎమ్మెల్యే ని కలిసినప్పుడు వారి ఆదేశాల మేరకు అక్కడ అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారని స్థానికులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ కలిసి వాడుకునే ఈ స్మశాన వాటిక అభివృద్ధిని వెంటనే చేపట్టాలని ప్రజలు కోరారు. సుమారు 50 మందికి పైగా హాజరైన ఈ బృందం వినతిని ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయం ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని, వెంటనే మున్సిపల్ కమిషనర్ ని పిలిపించి మాట్లాడతానని, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్, రంగంపల్లి, విష్ణుపురీ కాలనీ, ఆదర్శ్ నగర్ ప్రాంతాలకు చెందిన నివాసితులు పాల్గొన్నారు

## రైతులు విద్యుత్తు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి




పెద్దపల్లి రూరల్ నవంబర్ 10 అక్షరం న్యూస్

రైతులు రబీ సీజన్ లో లో వోల్టేజి సమస్యను రైతులు అధిగమించుకునేందుకు విద్యుత్తు మీటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని పెద్దపెల్లి డిఈటి బాలయ్య తెలిపారు సోమవారం మండలంలోని మూలశాల గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన నియంత్రికను ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ సోమవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా మూలసాలను సందర్శించి నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించి మాట్లాడారు ఖరీఫ్ సీజన్లో లో వోల్టేజ్ కారణంగా రైతుల విజ్ఞప్తి మేరకు మూలశాల గ్రామంలో నూతన నియంత్రికను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు విద్యుత్తు సమస్యలు ఎదురైనా నేరుగా పనులు చేయరాదని దీని ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురైతే 1912 కు సమాచారం అందించి పరిష్కార మార్గం పొందాలని తెలిపారు ఆయన వెంట డిఈ దాసరి తిరుపతి ఏఏ ఈ కనకం సంపత్ మాజీ సర్పంచ్ ఎలగందుల శంకరయ్య రైతులు సంపత్ రాజ్ కుమార్ రజనీకాంత్ సంపత్ మహేందర్ హెల్పర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు

## అందెశ్రీ కి కవి కన్నీళ్ళతో అశ్రు నివాలి అందెశ్రీ మృతి బాధాకరం కవి రవీంద్ర చారి




ఓదెల పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ పరమపదించడంతో సాహితీ ప్రియులు, కవులు, అభిమానులు బృందాలుగా విచారాన్ని వ్యక్తం చేశారు.

ఓదెల మండల కేంద్రంలో సోమవారం గవర్నర్ అవార్డు గ్రహీత, యువ కవి బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి ఆధ్వర్యంలో స్వామి మెడికల్ స్టోర్ సెంటర్లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ,, "అందెశ్రీ కేవలం గీత రచయిత మాత్రమే కాదు, తెలంగాణ సాహిత్య పుటల్లో చిరస్థాయిగా నిలిచే సృజనకర్త. ఆయన పాటల్లో తెలంగాణ నేల వాసన, పల్లె హృదయం, మన సాంస్కృతిక వైభవం ప్రతిఫలించాయి. 'తెలంగాణా వేడుక', 'జయ జయ తెలంగాణా' వంటి గీతాలు ఆయన సృజన శక్తికి ప్రతీకలు. ఆయన గళం మాయమైనా, గీతాలు చిరస్మరణీయంగా మారాయి" అన్నారు. "ఇలాంటి మహానుభావులు మనలో పుట్టడం మన అదృష్టం. ఆయన గీతాల ద్వారా తెలంగాణకు గౌరవం, సాహిత్యానికి మాధుర్యం, కవులకు ప్రేరణ లభించింది. యువత ఆయన ఆలోచనలను, సృజనాత్మకతను అనుసరించి ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. సృష్టి ఉన్నంత వరకు కవిత్వం రూపంలో బ్రతికే ఉంటాడు కవి. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మెడికల్ రాజేంద్రప్రసాద్.బురా రామచంద్రం, కొంపెల్లి అవినాష్, యువత తదితరులు ఉన్నారు.

## నేత్రదాతకు వందనం సంస్మరణ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ సభ్యులు



ఓదెల పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)

నేత్రదాత ఎంబాడి రామస్వామి సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్. నేత్రదాత కుటుంబానికి

అభినందనలు తెలిపిన స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి. నేత్రదాత ఎంబాడి రామస్వామి సంస్మరణ సభను, ఓదెల లోని నేత్రదాత స్వగృహంలో కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలోనిర్వహించారు ఈ సందర్భంగా నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు జ్ఞాపకను మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనిషి చనిపోయిన తర్వాత నేత్రాలు గాని అవయవాలు గాని దానం చేయాలని విలువైన శరీరని విడిచిపెట్టకూడదని ఎంతో విలువైన మానవ శరీరం ఎంతోమందికి ఉపయోగపడుతుందని గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్రదానులపై విశేష కృషి చేస్తున్న సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవలు చేస్తున్నామని ఎంతోమందికి అందులోకి చూపిన ప్రధానం చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ క్యాతం.మల్లేశం.క్యాతం వెంకటేశ్వర్లు ఇప్పనపల్లి .వెంకటేశ్వర్లు నేత్రదాత కుటుంబ సభ్యులు భార్య కనకమ్మ- కొడుకులు కోడళ్ళు కొమురయ్య- రాజ్యలక్ష్మి శంకర్ - మల్లేశ్వరి బోడు కుంటి స్వరూప - మొగిలి పబ్బతి గంగమ్మ- శ్రీనివాస్ పాల్గొన్నారు

## జిల్లా స్థాయి కోకో పోటీలలో శ్రీ వివేకవర్ధిని విద్యార్థులకు ప్రథమ స్థానం



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 10/అక్షరం న్యూస్ :-

ట్రస్మా మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచారు. జమాన్లపల్లిలోని విద్యా భారతి గురుకుల విద్యాలయంలో ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించిన పోటీల్లో కోకో విభాగంలో పాల్గొన్న విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ విజయంపై పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులను,పిఈటిని అభినందిస్తూ,వారి కృషి, క్రమశిక్షణ వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారు.అని తెలిపారు.అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి,ఎస్సై దీపిక విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, బాధ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘ గ్రామ ఇంచార్జీ గా గడ్డం నాగార్జున



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 10/అక్షరం న్యూస్ :-

కాట్రపల్లి సంఘ ఉపాధ్యక్షులు గడ్డం ఉప్పలయ్య అధ్యక్షతన కాట్రపల్లి గ్రామ పెద్దమ్మ గుడి ఆవరణలో సర్వసభ్య సమావేశము నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ. ముదిరాజు కులస్తులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు అనీ అన్నారు.వారిని ఆర్థికంగా,సామాజికముగా, రాజకీయ రంగాలలో రాణించే విధంగా నిను తోడ్పాటు అందించాల్సిందిగా అవసరం ఉందిఅని వారు అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ల నుండి రావలసిన పథకాలు అన్ని అందించేలా చేస్తాను.పెండింగ్ లో ఉన్నా సభ్యత్వ లను పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.ముదిరాజు కులస్తులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి వారి సమస్య లపై పోరాటం చేస్తాను అని అన్నారు.మత్స్యపారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య నెంబర్ 60 నీ అనుసరించి సర్వసభ్య సమావేశము నిర్వహించుకోని పర్సన్ ఇంచార్జీ గా ఎన్నుకొవాలి అని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసిఈ సమావేశం లో గడ్డం నాగార్జున ను గ్రామ పర్సన్ ఇంచార్జీ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని వారు తెలిపారు. పర్సన్ ఇంచార్జీ గా నియమించినందుకు సహకరించిన కుల పెద్ద మనుషులు మరియు కుల సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు తనిఖీ



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 10/అక్షరం న్యూస్ :-

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యం లో సోమవారం మహబూబాబాద్ లోని కీర్తి ప్రైవేట్ ఆసుపత్రి, కేసముద్రం లోని శ్రీ శ్రీనివాస ఆసుపత్రుల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులు,యునాని,ఆయుర్వేద,యోగ,ఫిజియోథెరపీ సెంటర్ లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కన్సల్టింగ్ డాక్టర్ వివరాలు, వారి సర్టిఫికెట్ లు అందుబాటులో ఉండాలని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల ధరల పట్టిక అందరికీ కనిపించే విధం గా ప్రదర్శించాలని,గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు,ఆడ మగ అని చెప్పినచో చట్టరీత్య చర్యలు తీసుకోబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.సారంగం,డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే ప్రసాద్, కె. వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్,లోక్య హెచ్ఈఓ, మనోహర్ ఎల్ డి కంప్యూటర్ తదితరులు పాల్గొన్నారు

## భారత వైద్య చరిత్రలో కొత్త అధ్యాయం..

# సహజ మరణం తర్వాత అవయవదానం!




ఓదెల /పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)

దేశంలోనే తొలిసారిగా సహజ మరణం పొందిన వ్యక్తి నుంచి అవయవాల సేకరణఢిల్లీ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు సాధించిన ఘనత'నార్మోథెర్మిక్ రీజనల్ పర్ఫ్యూజన్' అనే ప్రత్యేక ప్రక్రియ వినియోగంగుండె ఆగిపోయిన 5 నిమిషాల తర్వాత కాలేయం, కిడ్నీల సేకరణమోటార్ న్యూరాన్ వ్యాధిగ్రస్థురాలు గీతాచావ్లా అవయవదానంతో ఆదర్శంబ్రెయిన్‌డెడ్ కేసుల్లోనే సాధ్యమనుకున్న అవయవదానంలో కొత్త శకంభారత వైద్య రంగంలో ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా, సహజంగా మరణించిన వ్యక్తి నుంచి వైద్యులు విజయవంతంగా అవయవాలను సేకరించారు. ఢిల్లీలోని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు ఈ అరుదైన ఘనత సాధించారు. ఈ సంఘటనతో అవయవదానంపై ఉన్న పరిమితులు తొలగిపోయి, కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.సాధారణంగా మన దేశంలో బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి మాత్రమే అవయవాలను సేకరిస్తారు. అంటే, మెదడు పనిచేయడం ఆగిపోయినా గుండె కొట్టుకుంటున్న వారి నుంచే అవయవదానానికి చట్టపరమైన అనుమతి ఉంది. కానీ, ఢిల్లీ వైద్యులు 'నార్మోథెర్మిక్ రీజనల్ పర్ఫ్యూజన్' అనే ప్రత్యేక ప్రక్రియ ద్వారా సహజ మరణం తర్వాత కూడా అవయవాలను సేకరించి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు.మోటార్ న్యూరాన్ వ్యాధితో బాధపడుతున్న 55 ఏళ్ల గీతాచావ్లా ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చేరారు. ఆమె ముందుగానే తన అవయవాలను దానం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. నవంబర్ 6వ తేదీ రాత్రి 8.43 గంటలకు ఆమె గుండె ఆగిపోవడంతో సహజంగా మరణించారు. చట్టపరమైన నిబంధనల దృష్ట్యా, ఆమె మరణించిన ఐదు నిమిషాల తర్వాత వైద్యులు ఈ ప్రత్యేక ప్రక్రియను ప్రారంభించారు.ఈ విధానంలో పంప్ ద్వారా ఆమె పొత్తికడుపు భాగానికి రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించారు. దీనివల్ల కాలేయం, మూత్రపిండాలు పాడవకుండా సజీవంగా ఉన్నాయి. అనంతరం వాటిని విజయవంతంగా సేకరించి, అవసరమైన వారికి అమర్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రక్రియ గత రెండు దశాబ్దాలుగా వాడుకలో ఉన్నప్పటికీ, మన దేశంలో దీనిని చేపట్టడం ఇదే ప్రథమం. ఈ విజయంతో దేశంలో అవయవాల కొరతను అధిగమించేందుకు ఒక కొత్త మార్గం తెరుచుకున్నట్లయింది. గీతాచావ్లా కుటుంబం తీసుకున్న గొప్ప నిర్ణయం, వైద్యుల నైపుణ్యం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది.

## అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకు, సాహితీ లోకానికి తీరని లోటు

- **సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**



జ్యోతి నగర్ ఎన్టీపీసీ, నవంబర్ 10 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకు, సాహితీ లోకానికి తీరని లోటని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. అందెశ్రీ అకాల మరణ వార్త విని ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను, మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు మొదలైన గేయాలను రాసిన అందెశ్రీ రాసి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సమతా సైనిక దళ్ పక్షాన సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

- **జి.ఎం, కమిషనర్**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:

ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు ఏర్పాటుచేసిన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సీఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరి లు అన్నారు.సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, గోదావరిఖని శాఖ, సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనున్న శిబిరాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సీఎంపిఎఫ్ కమిషనర్లు హరిపచౌరి, డాక్టర్ కె.గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని, దానిని మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి సంస్థ వారు సంయుక్తంగా కలిసి పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి రెండు రోజులపాటు ఈ క్యాంపును పెట్టడం జరిగిందని, లైవ్ సర్టిఫికెట్ ను మొబైల్ ఉమంగ్ (ఉమంగ్) అనే యాప్ ద్వారా చేసుకొనుటకు అవకాశం కలదని, ఉద్యోగ విరమణ పొంది పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్యాంపు మంగళవారం కూడా ఇక్కడ కొనసాగించడం జరుగుతుందని ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం అధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తోపాటు ఇతర అధికారులు, సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ హెల్తి సింగరేణి అర్జీ వన్ లో ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం (ఐ.ఆర్.యస్) గారి ఆదేశానుసారం సింగరేణి సంస్థలో పని చేయు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కొరకు 'శ్రీ షణ్ముక శివ చంద్ర' హైదరాబాద్ యోగా గురువుచే "ప్రాచీన యోగా దినచర్య" కార్యక్రమం "మిషన్ హెల్తి సింగరేణి" అనే కార్యక్రమం స్థానిక ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 జియం శ్రీ లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ హాజరైనారు.

ఈ సందర్భముగా జియం మాట్లడుతూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సమాజంలో ముఖ్యముగా గుడ్ ప్యామిలీ, గుడ్ వర్కర్ గా యోగా వలన కలుగు పలితాల గురించి ఈ కార్యక్రమం గౌరవ చైర్మన్ బలరాం ఏర్పాటు చేయడం జరిగినదని ఇట్టి దానిని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ ఆచరించి ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు.

ఆలాగే ఈ సందర్భముగా యోగా గురువు 'శ్రీ షణ్ముక శివ చంద్ర' హైదరాబాద్ వారి సుదీర్ఘ అనుభవం 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమంలో భాగముగా యోగా వలన కలుగు ఫలితాలు ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చిన్న పాటి సూక్ష్మ వ్యాయామాల మీదా జబ్బుల నివారణ తదితర వాటి మీదా అవగాహన కార్యక్రమము నిర్వహించారు

ఈ కార్యక్రామములో ఆర్జీ.1 జియం శ్రీ లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయా ముజుందార్, ఎఐటియుసి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్.ఓ. టు జియం చంద్రశేఖర్, సియం.ఓ.ఐ.ఏ అధికారుల ప్రతినిధి క్రాంతి కుమార్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పివో హన్మంత రావు, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి రజిత డాక్టర్ కారం పద్మ, డాక్టర్ డిప్యూటి మెడికల్ ఆఫిసర్ ప్రసన్న అధిక సంఖ్యలో ఉద్యోగులు సేవా సభ్యులు పారిశ్రామిక ప్రాంత వాసులు పాల్గొన్నారు.




## అనుమతి లేని ల్యాబ్ లు, అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్లు

- **అవసరం లేకున్నా పరీక్షల పేరుతో అందిన కాడికి దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్స్ పై చర్య తీసుకోండి... డివైఎఫ్ఐ సాగర్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పారిశ్రామిక ప్రాంతంలో అనుమతిలేని ల్యాబ్స్ పైన అర్హత లేని టెక్నీషియన్స్ పైన వెంటనే సంబంధిత డి ఎం అండ్ హెచ్ ఓ చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పటల్లో ఏదో ఒక మూలన రక్త మూత్ర ఇతర పరీక్షల పరికరాలను ఏర్పాటు చేసుకొని అర్హత లేని టెక్నీషియన్స్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వేలల్లో పరీక్షల పేరుతో డబ్బులు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు.పారిశ్రామిక ప్రాంతంలో ఏదైనా అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఒకప్పుడు ఏదైనా వ్యాధి వస్తే సంబంధిత మందు గోలీలు ఇచ్చి పంపేవారని కానీ ఇప్పుడు ఎవరైనా హాస్పిటల్ కి వెళ్తే అవసరం లేకున్నా రక్త మూత్ర మరియు రక్త కణాల పరీక్షలు చేయించుకోవాలని పేషెంట్లను భయభ్రాంతులకు గురిచేసి పరీక్షల పేరుతో వేల రూపాయలు దండుకుంటున్నా గాని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. అంతే కాకుండా ఈ పరీక్షలు చేసే వ్యక్తులకు కనీస విద్యా అర్హత ఎంఎల్టి గాని డి ఎం ఎల్ టి కానీ ఉండాలి అలా అర్హత గల టెక్నీషియన్ ఎవ్వరు కూడా ల్యాబ్ లలో పని చేయడం లేదని హాస్పటల్ యాజమాన్యాలే తక్కువ జీతాలకు వారికి తెలిసిన వారిని బంధువులను మిత్రులను టెక్నీషియన్స్ గా పెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇటువంటి హాస్పటల్ యాజమాన్యాలపై సంబంధిత వ్యక్తులపై టెక్నీషియన్స్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



## అక్రమ బూడిద తరలిస్తున్న వ్యక్తి పై చర్య తీసుకోండి


- **కుందనపల్లి గ్రామస్థుల నిరసనం జిఎం ఆఫీస్ ముందు ధర్నా**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం

: అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన ప్రజలు సోమవారం జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు జిఎంకు వినతిపత్రం అందజేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్థులు తమ వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం ం కుందనపల్లి బూడిద చెరువు (ఆష్ పౌండ్) వద్ద గత పదేళ్లుగా కొందరు వ్యక్తులు అక్రమ బూడిద తరలింపులు నిర్వహిస్తూ గ్రామ ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం చేస్తున్న పెంచాల తిరుపతి అనే వ్యక్తి తన బినామీల పేర్లతో టెండర్లలో పాల్గొని కోట్ల రూపాయల విలువైన ఆస్తులు కూడబెట్టాడని గ్రామస్థులు తెలిపారు.అదే విధంగా, అతను స్థానిక రాజకీయ నాయకులతో చేతులు కలిపి కొందరిని డబ్బులు, మద్యం ఇచ్చి ప్రభావితం చేస్తూ గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడని గ్రామస్థులు ఆక్షేపించారు. ఇతని వల్ల గ్రామంలో భయభ్రాంతి వాతావరణం నెలకొంది అని వారు తెలిపారు.గతంలో కూడా ఈ వ్యక్తిపై గోదావరిఖని పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు కాగా, రౌడీషీటర్‌గా గుర్తింపు ఉన్నట్లు గ్రామ ప్రజలు జిఎంకు తెలిపారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని, గ్రామ ప్రజల భద్రతను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సంగెన శేఖర్, జక్కుల నారాయణ, మేకల స్వామి, బుర్ర వెంకటస్వామి, పెంతల శ్రీనివాస్, సుంకరి రవి, నాగరాజు, కుమార్, మౌనిక, రాజమ్మ, రామసుజాత, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## మీ ఆతిథ్యం అదుర్స్.. ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ ఛైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.

## కోచ్‌లు అప్‌డేట్ కావాలి: గౌతమ్ గంభీర్



ఓపెనర్లు మినహా బ్యాటింగ్ ఆర్డర్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. టీ20ల్లో ఎన్ని పరుగులు చేశామనేది ముఖ్యం కాదని, ఎంత ప్రభావం చూపించామనేదే కీలకమని చెప్పు కొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో గంభీర్.. బీసీసీఐ టీవీతో మాట్లాడాడు. ప్రపంచకప్‌కు మూడు నెలల సమయం మాత్రమే ఉందని ఆటగాళ్లంతా సిద్ధంగా ఉండాలని సూచించాడు. కాలంతో పాటు టీ20 క్రికెట్ కూడా మారుతుందని, కోచ్‌లు కూడా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డాడు.'శ్రీలంకలో నేను హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టిన తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకే ఐడియాలజీతో ఉన్నాను. ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఓపెనర్లను మినహాయిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్‌కు అంతగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. ఓపెనర్లు మినహా మిగతా బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు ఉంటాయి. ఎందుకంటే టీ20 క్రికెట్‌లో పరుగులు ఎన్ని చేశామనేది ముఖ్యం కాదు. ఎంత ప్రభావం చూపించామనేదే కీలకం.జనాలు కొన్నిసార్లు పరుగులు, ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు. తప్పుగా లెక్కిస్తారు. టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది. 120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి. అందుకే మేం తొలి రోజు నుంచే అందుకు తగిన బ్యాటింగ్ ఆర్డర్‌ను ఎంచుకున్నాం. ఈ ఆటను కూడా మేం అదే విధంగా ఆడాలనుకుంటున్నాం.టీ20ల్లో మేం సగటు, స్ట్రైక్రేట్‌ల గురించి ఆలోచిస్తూ ఆడాలనుకోవడం లేదు. ఏ పరిస్థితిలో ఏ ఆటగాడు ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే మేం ఆలోచిస్తున్నాం. ఇది ఈ జట్టుకు చాలా ముఖ్యమైనది. నా అభిప్రాయం ప్రకారం కాలంతో పాటు టీ20 క్రికెట్ మారుతుంది. కోచ్‌లు మారకపోతే ఆటలో వెనుకబడిపోతాం. టీ20 క్రికెట్‌లో మేం కాలానికి ముందే ఉండాలనుకుంటున్నాం. మా కుర్రాళ్లు ఈ ఆలోచనకు బాగా అలవాటు పడ్డారు. వారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు.భారత జట్టులో అద్భుతమైన ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఈ రకమైన స్పిన్ ఆల్‌రౌండర్ల లగ్జరీ ఏ జట్లకు ఉంది. విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పేస్ ఆల్‌రౌండర్ల లగ్జరీ మనకు దొరకదు. కానీ విదేశీ జట్లు మన దేశానికి వచ్చినప్పుడు అక్షర్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారు. వారు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలరు. కేవలం బ్యాటర్‌గా కూడా జట్టులో కొనసాగగలరు. ఇది జట్టుకు కలిసొచ్చే అంశం. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ చాలా కీలకమవుతారు. వారికి ఉన్న నైపుణ్యాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు. ఈ కారణంతోనే వాషింగ్టన్ సుందర్‌కు గత 7-8 నెలలుగా జట్టులో అవకాశం ఇవ్వడం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదో స్థానంలో అక్షర్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్‌లోనూ రాణించగలడు. పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేస్తాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం ఎప్పుడూ మంచిదే.

# సన్ రైజర్స్‌లోకి రోహిత్ శర్మ..?



ఐపీఎల్ 2026 సందడి మరికొన్ని రోజుల్లో మొదలు కాబోతుంది. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు.. ఇప్పుడు తమ టాప్ ప్లేయర్లను ఎక్స్ఛేంజ్ చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత హై ప్రొఫైల్ ట్రేడ్ అవుతుందంటున్నారు క్రీడా నిపుణులు.ముంబై ఇండియన్స్ ప్లేయర్ రోహిత్ శర్మ హైదరాబాద్కు.. బదులుగా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ముంబై ఇండియన్స్ కు మారబోతున్నట్లు నెట్టింట్లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటికైతే రెండు ఫ్రాంచైజీలు.. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అయితే ఇదంతా 'ఎక్స్'లో ఇండియన్ క్రికెట్ అనే అకౌంట్ నుండి వచ్చిన పోస్ట్‌తో మొదలైంది. రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో ఐదుసార్లు టైటిల్స్‌ని గెలుచుకుంది. హిట్‌మ్యాన్ బ్యాటింగ్‌కు వెన్నెముక లాంటివాడు.. తనకున్న అనుభవంతో ఏ జట్టునైనా టాప్‌లో ఉంచుతాడు. రోహిత్ మరియు అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేస్తే ఐపీఎల్ రికార్డులు బద్దలవుతాయని చాలా మంది క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముంబై ఫ్యాన్స్ మాత్రం.. రోహిత్ శర్మ హైదరాబాద్ కి వెళ్తే అది తమకు పెద్ద నష్టమని బాధపడుతున్నారు. అయితే ట్రావిస్ హెడ్ కూడా చాలా దూకుడుగా ఆడగల సమర్థుడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. హైదరాబాద్ తరపున కూడా గత సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇక ఈ ఒప్పందం జరిగితే ట్రావిస్ హెడ్ ముంబై తదుపరి కెప్టెన్ కావొచ్చని కొంతమంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రేడ్ చేస్తే రోహిత్ శర్మ అనుభవం, అభిషేక్ శర్మ దూకుడు కలిపి బలమైన ఓపెనింగ్ లైనప్‌ను తయారు చేసుకోవచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎల్ అభిమానులు డిసెంబర్ మినీ వేలం మరియు ట్రేడ్ విండో ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఎక్స్ఛేంజ్ పుకార్లు నిజమవుతాయా లేదా కేవలం ఊహాలేనా అనేది త్వరలోనే తెలియనుంది.

# 14నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం

**భారత్- దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్టులు**

**తిరిగి జట్టులోకి రానున్న రిషబ్ పంత్**

దక్షిణాఫ్రికా జట్టు భారతదేశ పర్యటనకు వస్తోంది. ఈ టూర్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నారు. దక్షిణాఫ్రికా, భారత్ సిరీస్ శుక్రవారం, నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ 14న ప్రారంభం కానుంది. భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రానున్నాడు. అంతకుముందు పంత్‌ను దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. పంత్ చేరికతో బ్యాటింగ్ మరింత పటిష్టం కానుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమై నవంబర్ 26 వరకు జరుగుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, రెండో మ్యాచ్ గౌహతిలో జరగనుంది. భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈ టెస్ట్ మ్యాచ్ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలోని బర్సపరా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతుంది. భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్-కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.

# ఎన్నికల సంఘం విశ్వసనీయత ప్రశ్నార్థకం.!

- ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.
- ఎన్నికల సంఘం మౌనం దేనికి సంకేతం.?

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్ ప్రతినిధి, నవంబర్ 10.(మహమ్మద్ యూసుఫ్ అలీ)

ఒకప్పుడు భారత ఎన్నికల సంఘం అంటే ప్రజాస్వామ్యానికి చిహ్నం. న్యాయం, నిష్పక్షపాతతకు ప్రతీక. టీఎన్ శేషన్ కాలంలో ప్రపంచం భారత్‌ను ఆశ్చర్యంగా చూసింది. కానీ నేడు ఆ సంస్థ అదే ధీటైన ధైర్యాన్ని, ధర్మాన్ని కోల్పోయిందనే భావన దేశవ్యాప్తంగా వ్యాపిస్తోంది.ఇటీవలి కాలంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు దేశ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఓటు చోరీ, బోగస్ ఓట్లు, ఒకే చిరునామా నుంచి వందలకొద్దీ ఓటర్లు, చిరునామా లేని ఓటర్ల నమోదు, ఇవన్నీ చిన్న ఆరోపణలు కావు. ప్రజాస్వామ్య పునాదులను కదిలించే అంశాలు, కానీ ఈ విషయంలో ఎన్నికల సంఘం చూపిస్తున్న నిర్లక్ష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది."అంతర్గత విచారణ చేస్తున్నాం" అనే మాటతో తప్పించుకోవడం ఎన్నికల సంఘానికి,ఆ సంస్థ హోదాకు దగ్గ జవాబు కాధు. ఒకప్పుడు దేశం మొత్తాన్ని కదిలించే దమ్మున్న సంస్థ, ఇప్పుడు అధికార పక్షం వైపు వంగిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈవీఎంల పనితీరు, ఓటరు జాబితాలో గల్లంతైన పేర్లు, డూప్లికేట్ ఓటర్ల




నమోదు ఏ అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఈ మౌనం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరోపణల ప్రకారం 25 లక్షల బోగస్ ఓట్లు, 5 లక్షలకు పైగా డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని చెప్పడం తేలిక విషయం కాదు. అవి నిజం కాకపోయినా ఎన్నికల సంఘం వాటిపై బహిరంగ విచారణ ప్రారంభించాల్సిన బాధ్యత ఉంది. కానీ బీజేపీ తో పాటుగా "ఇవి నిరాధార ఆరోపణలు" అని కొట్టిపారేయడం సంస్థ స్థాయిని తగ్గిస్తోంది. ఒకప్పుడు ఎన్నికల ఫలితాలను ప్రజలు "ఈసీ చెప్పిందే నిజం" అని గుడ్డిగా నమ్మేవారు. కానీ ఇప్పుడు ఆ విశ్వాసమే నశిస్తోంది. ఇది మంచి పరిణామం కాదు పైగా ప్రజాస్వామ్యంపై దాడి. స్వేచ్చాను లాక్కోవడం, నిక్కచ్చిగా దోపిడి చేయడమే. ప్రజల ఇష్టాలకు వ్యతిరేకంగా అధికారాన్ని హస్తగతం చేసుకోవడమే. ఇదిలా ఉంటే కమిషనర్ల నియామక వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మార్పు కూడా నిష్పక్షపాతతపై నీడ వేసింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కమిటీలో ఉండాల్సిన ప్రధాన న్యాయమూర్తి స్థానంలో హోం మంత్రిని చేర్చడం ద్వారా నిర్ణయాలు ఏకపక్షమయ్యే పరిస్థితి వచ్చింది. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం. "స్వతంత్ర పర్యవేక్షణ లేకుండా ఎన్నికల వ్యవస్థ నమ్మకం కోల్పోతుందని .మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్.వై. ఖురేషీ తో పాటు న్యాయ నిపుణులు పదేపదే హెచ్చరిస్తున్నా ప్రస్తుత కమిషన్ పట్టించుకోవడం లేదు. ఇక కోర్టు మార్గమే మిగిలిపోయింది, అది కూడా సంవత్సరాల తరబడి సాగుతుంది. ఇంతలో ఎన్నికలు ముగిసిపోతాయి, ప్రజాస్వామ్యానికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. మరో 5 సంవత్సరాల అధికారం తప్పుడు చేతుల్లోకి పోతుందని మేధావి వర్గం ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సంఘం తన గౌరవాన్ని కాపాడుకోవాలంటే, మాటలతో కాదు, చర్యలతో నిరూపించాలి. ఓటు చోరీ ఆరోపణలపై బహిరంగ విచారణ జరిపి ప్రజల ముందు సాక్ష్యాలు ఉంచాలి. దాచిపెట్టే ధోరణి, రక్షణాత్మక తీరు ఎన్నికల సంఘం పరువుతో పాటు నమ్మకాన్ని కూడ పూర్తిగా దెబ్బతీస్తుంది. ఎన్నికల సంఘం నిష్పక్షపాతతను నిలబెట్టుకోవడం దేశ ప్రజాస్వామ్యానికి అవసరం. లేకపోతే ఈ రాజ్యాంగ సంస్థ కూడా రాజకీయాల పావుగా మిగిలిపోతుంది. అదే మన దేశ ప్రజాస్వామ్యానికి అతి పెద్ద ముప్పు.ప్రజల నమ్మకం కోల్పోతే ఎన్నికల సంఘం పరిస్థితి ఎలా ఉంటుందో అనే విషయం కూడా ఆలోచించాలి.

# వ్యవసాయ సహకార సంఘాలు ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- వరి కంటే అధిక లాభం పామ్ ఆయిల్ పంటతో సాధ్యం
- 8 నెలల లోపు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం
- ఆయిల్ పామ్ మొక్క ఒకసారి నాటితే 30 ఏళ్ల ఆదాయం లభిస్తుంది
- అంతర్ పంటల సాగుతో మొదటి మూడు సంవత్సరాలు రైతుకు ఆదాయం
- ఆయిల్ ఫామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి ,నవంబర్-10 అక్షరం న్యూస్:
ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అన్నారు.
సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మాట్లడుతూ,లి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని
ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

- సింగరేణి పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షన్ అమలుకు సిఫారసు చేయండి.
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి ద్వారా థర్మల్ పవర్ ప్లాంట్ నెలకొల్పండి.
- సింగరేణి పురిటిగడ్డ ఇల్లందు మనుగడకు చర్యలు తీసుకోవాలి.
- బొగ్గు వెలికితీత పనులను అదనపు కార్మికులతో చేపట్టాలి.
- సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో గుండెరోగులకు క్యాట్లాగ్ ఏర్పాటు చేయాలి.

ప్రతిపాదనలో ఉన్న నూతన గనుల ప్రారంభానికి తక్షణ చర్యలు చేపట్టాలి.

- సింగరేణి సి అండ్ ఎండితో చర్చలు జరిపిన ఎమ్మెల్యే.
- గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని .



హైదరాబాద్ / నవంబర్ 10 / అక్షరం న్యూస్ - : సింగరేణి సంస్థ పరిరక్షణకు యాజమాన్యం పటిష్టమైన చర్యలు చేపట్టి కోల్ బెల్ట్ ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సోమవారం సంస్థ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం సింగరేణి భవన్లో అయన స్ట్రక్చరల్ సమావేశం సందర్భంగా మూడు గంటలపాటు చర్చలు జరిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతాల్లో విస్తారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, నూతన గనులు ఏర్పాటుచేయడం ద్వారా బొగ్గువెలికితీసి ఈ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు, సంస్థలో అదనపు కార్మికులు ఉన్నారని పదేపదే చెపుతున్న యాజమాన్యం నూతన గనులు ఏర్పాటుచేసి కార్మికులను సర్దుబాటు చేయాలని, ప్రవేటు సంస్థలకు బొగ్గుగనులను అప్పగించే కేంద్ర చర్యలను అడ్డుకోవాలన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సంస్థ ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేయాలని, ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన అన్నిరకాల వనరులున్నాయని అధికారు దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. సంస్థలో పనిచేసి పదవి విరమణపొందిన సుమారు 10వేలా మందికిపైగా మాజీ కార్మికులు కేవలం రూ.వెయ్యిలోపు పెన్షన్ పొందుతున్నారని, వీరికి ప్రభుత్వం అందించే పెన్షన్కు సిఫారసు యాజమాన్యం చేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ప్రభుత్వం నుంచికూడా సానుకూల స్పందన లభించిందని తెలిపారు. సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో, ఏరియా ఆస్పత్రుల్లో గుండె సంబంధిత కార్మిక రోగుల కాట్లాగ్ ఏర్పాటు చేసి అందుకు సంబందించిన మెరుగైన వైద్యం, ఆధునిక పరికరాలు ఆస్పత్రుల్లో అందుబాటులోకి తేవాలని సూచించామని తెలిపారు. తమ ప్రతిపాదనలపై సంస్థ సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారని, త్వరితగతిన తమ ప్రతిపాదనలు అమలుచేసేందుకు యాజమాన్యంపై వత్తిడి తెస్తామని కూనంనేని తెలిపారు.

## మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



శంకరపట్నం/కరీంనగర్/ నవంబర్ 10/అక్షరం న్యూస్:-
శంకరపట్నం మండల స్థాయిలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వ్యాసరచన ఉపన్యాస క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ మండల స్థాయి పోటీల్లో మొలంగూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మోరే మనోహర్,పురం సాయి చరణ్, ముత్తునూరి చరితేష్,నారెడ్ల సుష్మిత,నారెడ్ల సాహిత్య,ముత్తునూరి హర్షితలకు హెచ్ఎం నీరజా ప్రశంస పత్రాలు అందించారు. హెచ్ ఏం మాట్లాడుతూ విద్యార్థులు చదువు, సాహిత్య సాంస్కృతిక, క్రీడల్లో తదితరంగాల్లో చురుగ్గా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు దేశ్ముఖ్, బాబు, గీతారాణి, లక్ష్మీ పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్.



శంకరపట్నం/కరీంనగర్/ నవంబర్ 10/అక్షరం న్యూస్:-
రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ హెచ్చరించారు.రౌడీ షీటర్లకు కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లు,అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.చెడు నడక కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

- ఎస్సై శేఖర్ రెడ్డి.



శంకరపట్నం/కరీంనగర్/ నవంబర్ 10/అక్షరం న్యూస్:-
శత్రువులను పెంచుకుంటూ వెళ్తే శత్రుత్వమే పెరుగుతుందని రాజీ పడితే..ఇద్దరూ గెలిచినట్టేనని రాజీమార్గమే రాజ మార్గమని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. వివిధ కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతున్న వారు ఈనెల 15న జరిగే జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ కేసులకు సంబంధించి యాక్సిడెంట్,గొడవ,చీటింగ్,భూతగాదాలు వివాహ సంబంధానికి సంబంధించిన కేసులపై రాజీ పడదగిన కేసులపై రాజీపడి కేసులను క్లోజ్ చేసుకోవాలన్నారు. రాజా మార్గమే రాజ మార్గమని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 'మాయావినోదం' లో మేజిక్ రాజా ఫ్లాష్ మ్యాజిక్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన 'మాయావినోదం' మేజిక్, మిమిక్రి, మైమ్ ముగింపు వేడుకలలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా పాల్గొన్నారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలలో ఆదివారం రాజా హాజరై ఫ్లాష్ మేజిక్ ప్రదర్శించి, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాల కృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, జీవీఎన్ రాజు, మల్లం రమేష్, సామల వేణు, మిమిక్రీ శ్రీనివాస్, మైమ్ మధు, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ ను అందుకున్నారు. కాగా ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్రం నుండి కొద్దిమంది కళాకారులను మాత్రమే ప్రదర్శనల కోసం ఎంపిక చేయగా.. వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మేజిక్ రాజాకు మాత్రమే అవకాశం దక్కడం విశేషం. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు, రామగుండం యూ ట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, రాజాకు అభినందనలు తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 అక్షరం న్యూస్బీ
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనాజాలి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె. మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాల పరిశీలన

- రైతులకు అవగాహన
- హనుమంతునిపేటలో కూనారం శాస్త్రవేత్త సందర్శన



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 (అక్షరం న్యూస్)
పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో "నాణ్యమైన విత్తనం%-%రైతుకు నేస్తం (%ఋజుఎ%)" కార్యక్రమం భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కూనారం వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర గత ఖరీఫ్ సీజన్లో రైతులకు అందజేసిన నూతన వరి వంగడాలను సాగు చేసిన రైతుల పొలాలను పరిశీలించారు. గన్నమనేని తిరుపతి రావు వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మాట్లాడిన డాక్టర్ సతీష్ చంద్ర గారు నాణ్యమైన విత్తనోత్పత్తి, విత్తనం ఎంపిక, చీడపీడల నియంత్రణపై విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ శ్రీనాథ్ , మండల వ్యవసాయ అధికారి అలివేణి, ఏఈఓ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివి

- **విద్యాశాఖ విధానాన్ని రూపకల్పన చేసిన అబుల్ కలాం ఆజాద్ రాష్ట్ర మైనారిటీ నాయకులు: డా. నయీమ్ ఖురేషి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 10/ అక్షరం న్యూస్: మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివనీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన విద్యావ్యవస్థకు చేసిన కృషిని గుర్తు చేసుకోవడానికి 2008 లో కేంద్ర విద్యా శాఖ ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా ప్రకటించిందని, స్వాతంత్ర భారతదేశం యొక్క తొలి విద్యాశాఖ మంత్రి అయినా అబుల్ కలాం ఆజాద్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో ముఖ్య పాత్ర పోషించారని, రచయితగ అనేక పుస్తకాలు రాశారని, విద్యాశాఖ విధానాన్ని మంచి రూపకల్పన కల్పించారని, స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర వహించారని ,ఆ మహానీయుడు 1888 వ సంవత్సరం నవంబర్ 11వ తేదీన సౌదీ అరేబియా లోని మక్కా ప్రాంతంలో జన్మించి భారత దేశానికి అనేక సేవలు అందించారని, ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ విద్యా దినోత్సవం ప్రతి ఒక్కరు జరుపుకోవాలని కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

- **అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు.**
- **ఇల్లందకుంట ఎస్ ఐ ఎం క్రాంతికుమార్.**

కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 10/అక్షరం న్యూస్:



ఇల్లందకుంట మండల కేంద్రం మీదుగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా విలాసాగర్ మానేరు వాగు నుండి శంభునిపల్లి గ్రామానికి చెందిన వాసాల సంతోష్ ను అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎస్ఐ క్రాంతి కుమార్ పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహెూన్నత మానవతావాద కవి అందెశ్రీ

- **డాక్టర్ అందెశ్రీకి ఘనంగా నివాళులు**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్10/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆ ధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర గీ త రచయిత అందెశ్రీ మృతికి సంతాపసభ నిర్వహించారుకళాశాలఇంచార్జి ప్రిన్సిపల్ అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థు లతో కలిసి డాక్టర్ అందెశ్రీ ఆకస్మిక మృతికి మౌనం పాటించారుఆయన చిత్రపటానికి పూలమాలవేసిఘనంగానివాళులు అర్పిం చారు ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రి న్సిపల్ డాక్టర్ వి శంకరయ్య మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య బడి మెట్లుఎక్కకుండానే గొప్పకవిగా ఎదిగారని పశువుల కాపరిగా తాపీ మేస్త్రి గా సాధన చేస్తూగొప్పపాటలు రచించారని తెలిపారు. ఆయన రాసిన జయ జయహే తెలంగాణ రాష్ట్రగీతం అయిందని మాయమైపోతున్న డమ్మా మనిషన్నవాడుఅనేపాట మానవ త్వానికి ప్రతీక అని తెలంగాణ ఉద్యమం లో ఉర్రూతలూగించిన పాటలు రాసి పాడి న వాగ్గేయకారుడనీ పేర్కొన్నారు ఈ సంద ర్భంగాఅందెశ్రీ తోతనకున్న అనుబంధాన్ని గుర్తుకుచేసుకుని అందెశ్రీని కోల్పోవడం తె లంగాణా సాహితి లోకానికి తీరని లోటని తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలోజయ జయహే తెలంగాణ గేయం కోట్లాదిప్రజలగొంతుకైనిలిచిందని కొనియా డారుఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగం అధిపతి టి ఎస్ కెసి కో ఆర్డినేటర్ శివకుమార్ నాగనీక సైన్స్ విభాగం అధిప తిడాబుద్దెఅరుణ్ కుమార్ సీనియర్ అ ధ్యాపకులుఅమరేశంప్రభాకర్ రావుఎన్ఎ స్ఎస్ కార్యక్రమఅధికారులుచంద్రకాంత్ రాణి అధ్యాపకులుడాక్టర్ గంగారెడ్డి డాక్టర్ సిద్దురాజుకృష్ణ ప్రసాద్ డాక్టర్ గోదావరి సం తోష్ సురేష్ రెడ్డిసంగీతకీర్తిస్వప్న కిరణ్ కు మార్ దశరథ్ మహమూద్ అధ్యాపకేతర బృందంవిద్యార్థినివిద్యార్థులుపాల్గొన్నారు

# ఖరీదైన పైసలతో అరుదైన శాస్త్ర చికిత్సలు

- **జమ్మికుంట ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యుని ఘనత.**




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 10/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స చేసామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ వైద్యుడు ఆ రోగి దగ్గర నుండి ఎంత డబ్బులు వసూలు చేశాడో రోగి కుటుంబ సభ్యులకు మాత్రమే తెలుసు, పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వ వైద్యుడు ప్రభుత్వం నుండి పేద ప్రజల సొమ్ము నెలనెలా జీతం తీసుకుంటూ ప్రైవేట్ ఆస్పత్రిని నడిపించుకుంటూ అరుదైన శాస్త్ర చికిత్సలు మా ఆస్పత్రి నందు నిర్వహిస్తున్నామని గొప్పగా చెప్పుకోడానికి చూస్తే ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి ప్రజలకు మేలు చేయవలసిన ప్రభుత్వ వైద్యుడు, ప్రజల సొమ్ము ప్రభుత్వం అందించే జీతం తీసుకుంటూ ప్రైవేట్ ఆస్పత్రిలో అరుదైన చికిత్సలు చేస్తున్నాను అని గొప్పలు చెప్పుకునే వైద్యులను ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సహిస్తుందో ప్రజలకు అర్థం కాని ప్రశ్న? నెల నెల జీతం తీసుకునేది ప్రజలు ప్రభుత్వానికి వివిధ రూపాల్లో చెల్లించే పనుల ద్వారా ప్రజల దగ్గర నుండి తీసుకున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం మీకు జీతం అందిస్తుంది. ఆ విషయాన్ని మర్చిపోయి తన వ్యక్తిగత స్వలాభమే ధ్యేయంగా తన వ్యక్తిగత ఇమేజ్ కోసం తన ఆసుపత్రి పబ్లిక్ సిటీ కోసం ప్రభుత్వ వైద్యులు చేసే ప్రకటనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర,జిల్లా అధికారులు ఇలాంటి వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి.**

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 10/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకొండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. సెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తార్పాలిన్లు, మంచినీరు, దారం, గన్ని సంచులు, రవాణా



సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు.ఈ సీజన్ లో సన్న వడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు క్వింటాల్కు 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు.

అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

రైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్, మరియు అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి..

- మంత్రి పొన్నం ప్రభాకర్
- జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ని చరవాణి ద్వారా వివరాలు తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 10/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విధ్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఉన్నతాధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటిని చరవాణి ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందు విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని వారికి మంచి వైద్య చికిత్స అందించాలని, వారి ఆరోగ్యం పట్ల అధికారులు ఎప్పటికి అప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉందని నిర్ధారణ అయితే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాలలో 17 మంది విద్యార్థులకు అస్వస్థత

- **ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు**
- **విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించిన హాస్పటల్ సూపరిడెంట్ శ్రీకాంత్ రెడ్డి**
- **విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయ స్థితి లేదు అందరూ సురక్షితంగా ఉన్నారు.**
- **జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ శ్రీకాంత్ రెడ్డి.**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 10/అక్షరం న్యూస్: పట్టణంలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత 17 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు గమనించి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. విద్యార్థులను హాస్పిటల్ సూపరిడెంట్ శ్రీకాంత్ రెడ్డి పరీక్షించి విద్యార్థులకు వైద్యాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు భోజనంలో ఉడకబెట్టిన కోడి గుడ్డు తిన్న తర్వాత విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, పిల్లలకు మెరుగైన వైద్యాన్ని అందించామని, ఏ ఒక్క విద్యార్థికి ఎలాంటి ప్రాణహాని లేదని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకుల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి


- **తహసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేత**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్10/ అక్షరంన్యూస్:మధ్యాహ్న భోజన నిర్వాహ కులుతమ సమస్యలను ప్రభుత్వంవెంటనే పరిష్కరించాలనికోరుతూ సోమవారం తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ను కలిసి వినతిపత్రా న్ని అందజేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ రా ష్ట్రవ్యాప్తంగా54200మంది మధ్యాహ్న భో జనం నిర్వాహకులు అనేక సమస్యలతో స తమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చే శారుప్రభుత్వంబిల్లులనుసకాలంలో చెల్లిం చకపోవడంతోఅప్పులుచేసిపథకాన్ని నిర్వ హిస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నా మని అన్నారు రాష్ట్రంలో పేద బడుగు బల హీన వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటుమంచిభోజనాన్ని అందిస్తున్న కార్మికు ల పట్ల ప్రభుత్వము మంచి ఆలోచనతో గ తంలో ఇచ్చిన హామీల మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారుఅనంతరం జి ల్లా అధ్యక్షురాలు సోఫియా మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువు లు గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫ రా చేయాలని అన్నారు కార్మికులకు సామా జిక ప్రమాద బీమా సౌకర్యం కల్పించి ప్రభు త్వ రంగంలో నిర్వహించాల్సిన మధ్యాహ్న భోజన పథకాన్ని సంట్రలైజ్డ్ కిచన్ విధాన ము పేరుతోనే ప్రైవేట్ సంస్థ అయిన అక్ష యపాత్రకు అప్పగించే విధానాన్ని విరమిం చుకోవాలని డ్రెస్ కోడ్ తో పాటు కార్మికు లకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమేఇచ్చి ఉ ద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశా రుఈనెల24న హైదరాబాద్ లోచలో కమీ షనరేట్ ముట్టడికార్యక్రమంనిర్వహిస్తు న్నందునఆరోజున వంట నిలిపి వేయబడు తుందని అధికారులుపిల్లల తల్లిదండ్రులు మేధావులుసహకరించాలని విజ్ఞప్తి చేశారు తమడిమాండ్లలో భాగంగా అపరిష్కృతం గా ఉన్న కోడి గుడ్డు 910వ తరగతులకు 2000వేతనం అల్పాహారం బిల్లులు వెంట నే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 10,000 రూపాయల వేతనాన్ని అమలు చేయాలని స్లాబ్ రేటు 25 రూలు ఇవ్వాలి లేదానిత్యాసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలిపారు

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పిఎ ఫ్ ఇఎస్ఐసామాజిక ప్రమాద బీమా సౌక ర్యముకల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంగీత అంబవ్వ బాలమని శాలిబాయ్ హుస్సేన్ బి రాములు తదిత రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /నవంబర్ 10 (అక్షరం న్యూస్ -కామారెడ్డి)

మద్నూర్ మండల కేంద్రంలో గుడాల్వర్ సవిత గారి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు గుడాల్వర్ సవిత గారిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు.అయితే ఇప్పుడు మన జుక్కల్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు.పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని చెప్పారు.జుక్కల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు.నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె కూడా లేకుండా ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నదే తన ఆశయం అని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు పునరుద్ఘాటించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## హమాలీ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబరు 10:

జిల్లా కేంద్రంలో ఈ నెల 14న జరిగే హమాలి యూనియన్ జిల్లా రెండవ వ హాసభను జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. రఘు నాథపల్లిలో సోమవారం జరిగిన హమాలీ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులు ఎద ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో కృషి చేస్తున్నామని అన్నారు. హమాలీలకు హెల్త్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 14న జరిగే హమాలి యూనియన్ జిల్లా రెండవ మహాసభకు హమాలి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మ ద్దూరి యాదగిరి, పెండేల శ్రీనివాస్, దేవర హరిబాబు. కొంగరి నర్సయ్య, మల్లేష్, నర్సింహులు, సత్తయ్య, వీరస్వామి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 10:ఘనాపూర్ స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని కోమల్లలో శ్రీభక్త మార్కండేయ పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తాటికొండ వెంకటేష్ యాదవ్, బొల్లపల్లి కుమారస్వామి, లోనే శ్రావణ్ కుమార్, పరుశరాములు, సత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

- **సీఐ సదన్ కుమార్**



కరీంనగర్ /చిగురుమామిడి/నవంబర్ 9 (అక్షరం న్యూస్)

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యమని తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ అన్నారు. సోమవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,ఎస్సై సాయికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలతో కలిసి గంజాయి,మత్తు పదార్థాలు నిర్మూలించడంలో “మన ఊరు మన బాధ్యత “అనే గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం సీఐ సదన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ను నిర్ణయించే యువత మత్తు పదార్థాల బారినపడకుండా ఉండేందుకు సరఫరాదారులు,ఉత్పత్తిదారులపై ఉక్కుపాదం మోపే దిశగా ముందుకు వెళ్తున్నమన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించిన అమ్మిన,రవాణా చేసిన,సాగుచేసిన,ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ఇతరులతో ఆడించిన తమ దృష్టికి తీసుకురావాలని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మండలంలోని ఆయా గ్రామాలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ లను కేటాయించామని గ్రామంలో జరిగే కదలికలపై వారికి తగు సమాచారం అందిస్తూ సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను సీఐ కోరారు.యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందని,మత్తు పదార్థాలు,ఆన్లైన్ బెట్టింగ్ తో కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని పోలీస్ సిబ్బందికి సీఐ సూచించారు. మత్తు పదార్థాలకు లోన్ కాకుండా ఎప్పటికప్పుడు పాఠశాల విద్యార్థులకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించిన వారిని వారి యూరిన్ ను టెస్ట్ చేసి నిమిషాల్లో పట్టుకుంటామని, ఎవరు తప్పించుకోలేరని సిఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ శిఖరంకు ఘన నివాళులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 10: గుండెపోటుతో అకాల మృతి చెందిన ప్రజా కవి, గాయకుడు అందెశ్రీ చిత్రపటా నికి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వెల్ది తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ మాలమహానాడు నాయకుడు రాసమల్ల మల్లేష్, నీలం భాస్కర్, జీడికంటి శ్రీనివాస్, కల్పగూరి హరినాథ్, శివకుమార్, సింగపురం అఖిల్, కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

## అమ్మ అక్షరమాల' ను విజయవంతం చేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 10:

జిల్లాలోని నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖాధికారి ఆవుల విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మండలంలోని ప్రతి గ్రామం నుండి ఇద్దరు వోబీ లతో పాటు ఒక వీవోఏలకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాశాఖాధిరి ఆవుల విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరాక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు వాలంటీర్ టీచర్లను ఉల్లాస్ యాప్లో నమోదు చేయడం జరిగిందని, ఉల్లాస్ కార్యక్రమం విజయవంతం చేయడంలో వారు ప్రధాన భూమిక పోషించనున్నారని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో నూరోద్దీన్, ఉల్లాస్ జిల్లా ఇన్చార్జీ మురాల శంకర్ రావు, మం డల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు వసంత, హైమావతి, శ్యామల, డిపిఎం ప్రకాష్, ఏపిఎం ఎల్లస్వామి, రాజమౌళి, సిఆర్పిలు కవిత, సునీత తదితరులు పాల్గొన్నారు

## రామగుండం ఎన్టిపిసి పంప్ హౌస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుడు అనుమానస్పద మృతి... 20 లక్షలు నష్టపరిహారం ఇప్పించిన జేఏసీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండం పంపు హౌస్ వద్ద ఆదివారం రాత్రి కాటన్ శ్రీనివాస్(50) అనే కాంటాక్ట్ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తలకు తీవ్రమైన గాయాలు కాగా అతని మృతదేహం పని స్థలంలోని పొదల్లో కనుగొన్నారు. అతని మృతిపై రామగుండం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం ఉదయం రెండో షిఫ్ట్ లు కూడా చేసిన శ్రీనివాస్ ఎంతకు ఇంటికి రాకపోయేసరికి దగ్గర్లోనే ఇల్లు ఉండటంతో అతని భార్య స్థానికులు కలిసి పంప్ హౌస్ వద్ద వెతకడంతో గాయాలతో మృతి చెంది కనిపించాడు వెంటనే ఎన్ టి పి సి అధికారులకు పోలీసులకు సమాచారం అందించారు. శవాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఉదయం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు ఆస్పత్రి వద్ద చేరుకొని ఈ సంఘటనకు బాధ్యత ఎన్ టి పి సి అధికారులు వహించాలని డిమాండ్ చేశారు. పంప్ హౌస్ వద్ద సరైన భద్రత చర్యలు లేవని, తరచూ స్క్రాప్ దొంగతనాలు వచ్చే దొంగలు బెదిరిస్తూ ఉండేవారని, స్క్రాప్ కోసమే హత్య చేసి ఉంటారని అన్నారు. ఎన్టిపిసి యాజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా సిఐఎస్ఎఫ్ గాస్తి తిరగడం కానీ సరైన లైటింగ్ ఏర్పాటు చేయలేదని వారు తెలిపారు. కాగా ఎన్టిపిసి అధికారులతో సాయంత్రం చర్చలు జరిగాయి కాంట్రాక్టర్లు కాంట్రాక్టు సంఘం నాయకులు కార్మిక సంఘాల నాయకులకు మధ్య జరిగిన చర్చల్లో ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వాలని నష్టపరిహారం 20 లక్షలు చెల్లించడానికి అంగీ కారం కుదిరింది. ఈ చర్చలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయోధ్య సింగ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు బిక్షపతి చిలక శంకర్ భూమల చందర్ లక్ష్మారెడ్డి శంకర్ రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా మృతుడు శ్రీనివాస్ కు భార్య కూతురు ఉన్నారు. ఈ సంఘటన రామగుండం పట్టణంలో సంచలనంగా మారింది

## ఎల్లారెడ్డి నూతన డిప్యూటీ డిఎంహెచ్ ఓ గా హిమబిందు

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్10/ అక్షరంన్యూస్:

లింగంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవైద్యురాలుహిమబిందుఎల్లారెడ్డి డిప్యూటీ డిఎంహెచ్ ఓగా సోమవారం బా ధ్యతలు స్వీకరించారుఈమేరకు డిఎంహె చ్ఓ చంద్రశేఖర్ ఆమెకునియామక పత్రా న్నిఅందించారుఈసందర్భంగాఆమె మా ట్లాడుతూ రోగులకు సరైన రీతిలో వైద్య సే వలు అందించడానికితనవంతు కృషి చేస్తా నని అన్నారు



## 10 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పట్టిక, 40 లీటర్ల నాటు సారాయి పట్టివేత

- **ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు**

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 10/అక్షరం న్యూస్ :-10 క్వింటాళ్ళా నల్లబెల్లం,50 కిలోల పట్టిక,మరియు 40 లీటర్ల నాటు సారాయి, స్వాదీనం ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి బెల్లాన్ని తరలిస్తున్న రెండు మోటార్ సైకిల్ లను సీజ్ చేసిన కేసముద్రం ఎస్ ఐ.కే క్రాంతి కిరణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూర్ నుండి నల్లబెల్లం, పట్టికలను తెచ్చి ఒక దగ్గర డంప్ చేసి కేసముద్రం పరిది లోని ముత్యలమ్మ తండా , తవుర్య తండా లలో అమ్మ తున్నరనే నమ్మదగిన సమాచారం తో కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ తన సిబ్బందితో కలసి రాత్రి పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తూ ముత్యాలమ్మతండా శివారులో నల్లబెల్లం,పట్టిక,నాటు సార ను తరలిస్తున్న మాలోతు అశోక్ తండ్రి వాగ్య 28 సం:, కులం లంబాడా,వృత్తి: వ్యవసాయం, ముత్యాలమ్మ తండా,కేసముద్రం మండలం గుగులోతు సురేష్ తండ్రి హర్య 24 సం: కులం లంబాడా, వృత్తి: వ్యవసాయం,చంద్రు తండా,తావుర్య తండా గ్రామం,కేసముద్రం మండలం లను పట్టుకుని వారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.నల్ల బెల్లం,పట్టిక ,నాటుసారాను తరలితున్న రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.స్వాదీన పరచుకున్న నల్లబెల్లం,పట్టిక,నాటుసారా విలువ 1,20,000/- రూపాయలుఉంటుందని తెలిపారు.ఇకమీదట ఎవరైనా నల్ల బెల్లం,పట్టిక నాటు సార ల వ్యాపారం చేస్తే వారిపైన కఠిమైనా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఎస్సై కే. క్రాంతి కిరణ్ , సెకండ్ ఎస్సై %ూ%.నరేష్, వారి సిబ్బందిని సీఐ,వై. సత్యనారాయణ అభినందించారు.

## కవి అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు ఐలయ్య యాదవ్

ఓదెల పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనికొలనూరు రైల్వేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకార్ల ఫోరమ్ ఆధ్వర్యంలో కవి అందెశ్రీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమం ఉదృతంగా జరుగుతున్న సందర్భంలో జయ జయహే తెలంగాణ గీతం రచించి తెలంగాణ ప్రజల అభినందనలు పొందిన గొప్ప వ్యక్తి, గత ప్రభుత్వం గుర్తించలేదు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆ గీతాన్ని రాష్టియ గీతాంగా ప్రకటించాడు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నాడు ఈరోజు తెల్లవారుజామున ఆయన మరణించాడు అయన ఆత్మకు శాంతి కలగాలని అయన ఫొటోకు పూలమాల వేసి నివాళులు అరపించడమైనది. అని అన్నారు ఈ కార్యక్రమం లో కందుల అశోక్ పటేల్, గాజుల శివశంకర్, సాతురి రాజేశం, కర్రే లక్సమారెడ్డి, కర్కా మోహన్ రెడ్డి, మేరె శంకరయ్య, శీలం మల్లారెడ్డి, కొంగరి శంకరయ్య, కర్రే ప్రభాకర్ రెడ్డి, సాధాకర్ రెడ్డి, గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉద్యోగుల ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లు వెచ్చించనున్న సంస్థ

- **.హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు..**
- **39వ నిర్మాణాత్మక సమావేశంలో పాల్గొన్న గుర్తింపు సంఘం నాయకులు, సంస్థ సి%డ%ఎండీ.**



బెల్లంపల్లి,/ నవంబర్ 10(అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతీ ఉద్యోగి భాగస్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగు పరుస్తూ ప్రతీ ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్ లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు..

బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. రక్షణ, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు.

సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించేలా విస్తరణ ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. బొగ్గు రంగానికే పరిమితమైన సంస్థను 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేసేలా తీర్చిదిద్దేందుకు వీలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ, అలాగే విశ్వవ్యాప్తంగా కీలక ఖనిజ అన్వేషణ, మైనింగ్కు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఉన్న 40 వేల మంది ఉద్యోగులు, సంస్థపై ఆధారపడిన 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్ దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంలో దక్కించుకోవడానికి కృషి చేస్తున్నామని, తద్వారా సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ ఉంటుందన్నారు.

300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం..

సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ సంస్థల్లో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల పిల్లలకు జాతీయ స్థాయి విద్యా బోధనను అందించేందుకు ఇప్పటికే రామగుండం-2 ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్ను ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని, కానీ కంపెనీ మనుగడ విషయంలో పని సంస్కృతిని మెరుగుపరిచే బాధ్యతను పంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణిని అంతర్జాతీయ కంపెనీగా తీర్చిదిద్దడానికి సీఎండీ ఎన్.బలరామ్ తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణిని కాపాడటానికి తమ యూనియన్ తరఫున ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కొత్తగూడెంలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశ్రాంత కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. కొత్తగూడెం భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్ కోసం కొత్త ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాల్సిందిగా కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కోసం ఈఎస్ఐ సేవలు అందించేందుకు యాజమాన్యం తీసుకున్న చొరవను అభినందించారు. అలాగే కొత్తగూడెం బస్టాండ్ ఆధునీకీకరణ కోసం సామాజిక బాధ్యత నిధులను కేటాయించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యక్రమానికి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఎం.తిరుమల రావు (ఈ అండ్ ఎం), జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.

## ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- **రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

జనగామ జిల్లా,/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 10:

రైతులు పండించిన వ రిధాన్యాన్ని దళారుల చేతిలో మోసపోకుండా పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేసి రైతు సంక్షేమానికి కాంగ్రేస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. జనగామ వ్యవసాయ మార్కేట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. కంచనపల్లి సొసైటీ నూతన భవనానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే కంచనపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా టార్డిలిన్లు. ప్యాడీ క్లీనర్లు అందుబాటు ఉన్నాయని. రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి చివరి గింజను కొనుగోలువరకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు, ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ అయితే జయరాములు. డిసిసి బ్యాంకు ఆడిటర్ ఉమ శంకర్, ఏఈఓ కరుణాకర్. సొసైటీ సీఈఓ ప్రశాంత్, సొసైటీ పాలకవర్గ సభ్యులు మూడ ధర్మ నాయక్, కడుదుల విజయ్, ఏలీయా. గూడేల్లి మహేష్, వెంకటేశ్వర్లు. చల్ల ధర్మారెడ్డి, జనగామ మార్కేట్ డైరేక్టర్లు పర్శ సిద్దేష్, ఎండీ భాష్మియా, తోటకూరి రమేష్ యాదవ్, బంద కుమార్, నామాల శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు, శీలం కొండల్ రెడ్డి. రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోనే సోమాజి. సీనియర్ నాయకులు లోనే రవీందర్. రంగోజు ఈశ్వరయ్య, కడుదుల హరినాథ్, వల్లాల పురుషోత్తం, గొల్లూరి ఏలీయా: ఓరుగంటి మనోహర్, మదరపు తిజు, బిక్షపతి, వాడపల్లి జానీ, లోనే నితిన్. తాళ్ళపల్లి సందీప్, రాజు, శ్రీకాంత్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు





# ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ వద్ద వెలిసిన దుర్గాదేవి విగ్రహం

- ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, ఎన్టిపిసి హిందు వాహిని శ్రేణులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టిపిసి ఏరియా సోలార్ ప్లాంట్ పక్కనే ఉన్న ఏరియాలో అష్టభుజాలతో సింహ వాహిని దుర్గాదేవి విగ్రహం బయటపడింది. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు తెలిసిన వివరాల ప్రకారం సోలార్ ప్లాంట్ పక్కన స్థలంలో దుర్గ అమ్మవారి విగ్రహం బయటపడింది. స్థానికులు గుర్తించి హిందూ వాహిని శ్రేణులకు తెలపడంతో హిందూ వాహిని శ్రేణులు అర్చకులు సతీష్ శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి విగ్రహాన్ని పాలతో సంప్రోక్షణ చేసి, పసుపు కుంకుమలను సమర్పించి ప్రత్యేక హారతులను ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గ దేవి అమ్మవారు వెలిసిన తీరు చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని శ్రేణులు కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్ కుమార్, రవీందర్, సదానందం, బాబు, సాయి, మిన్ను, సంపత్, శివ, విక్కి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది మరింత సమర్థవంతంగా సేవలందించాలి.. అరుణ శ్రీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగరంలో పారిశుధ్యం మెరుగుపడేందుకు సిబ్బంది మరింత సమర్దవంతంగా సేవలందించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో దృష్టికి వచ్చిన సమస్యలు సాధ్యమైనంత వరకు అదే రోజు పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలో సేకరించిన తడి చెత్త ను రీ సైకిలింగ్ కొరకు కంపోస్ట్ యార్డ్ కు తరలించాలని అన్నారు . ప్రతి స్వచ్ఛ ఆటో కనీసం రెండు సార్లు పూర్తి సామర్ధ్యంతో డంపింగ్ యార్డ్ కు తప్పనిసరిగా వెళ్ళేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థ, వసతి గృహాలలో నగర పాలక సంస్థ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పారిశుద్ధ్య తనిఖీలు చేపట్టడంతో పాటు నగర పాలక సంస్థ ద్వారా సానిటరీ సర్టిఫికేట్ పొందేలా అవగాహన కల్పించాలని అన్నారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా , అపరిశుభ్ర వాతావరణంలో అనారోగ్యకరంగా పదార్థాలు తయారు చేసి విక్రయించినా , చెత్త బయట పడవేసినా బాధ్యులకు జరిమానా విధించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , సానిటరీ జవాన్లు , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు తదితరులు పాల్గొన్నారు .

## సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్

# జాగృత్ భారత్ 2025 గురించి సమీక్షా సమావేశం..

- సింగరేణిలో 6000 కంప్యూటర్లు.. 350 కిలోమీటర్ల కమ్యూనికేషన్ వ్యవస్థ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్ జీ వన్ జిఎం కార్యాలయం లో సోమవారం సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ జాగృత్ భారత్ 2025 నేరాల గురించి అధికారులతో మరియు ఆర్జీ.1 ఏరియా సిబ్బందితో సమీక్షా సమావేశం, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా ఆర్.జి.1 ఏరియా జియం శ్రీ లలిత్ కుమార్ హాజరయినారు. ఈ సందర్భముగా జియం మాట్లడుతూ సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ జాగృత్ నేరాల గురించి ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితం లో తెలుసుకోవలసిన ముఖ్య విషయం అని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 6000 వేల పైగా కంప్యూటర్లను వాడుతున్నామని, సుమార్ 350 కిలో మీటర్ల దూరం కమ్యునికేషన్ నెట్ వర్క్ విస్తరించి ఉందన్నారు ఇంతటి విస్తృత కమ్యునికేషన్ నెట్ వర్క్ వ్యవస్థ ఉన్నప్పటికీ ఎక్కడ కూడా ఎలాంటి సైబర్ సెక్యూరిటీ సంబంధించిన సమస్య తలెత్తా కుండా ఐ.టి డిపార్ట్ మెంట్ ఎప్పటి కప్పుడు పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీకి తోడు సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని, ప్రతి రోజు సైబర్ నేరస్తుల చేతిలో అమాయక ప్రజలు మోసానికి గురవుతున్నారని దీనికి కారణం వారికి సరైన అవహగన లేక పోవటం అని, ప్రతి ఒక్కరు కూడా కంపెని విలువైన విషయాలు గాని లేదా వారి యొక్క నగదు సంబంధించి పర్సనల్ డేటా ను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. కంపెనిలో సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ జాగృత్ అమలు పరచటం ద్వారా కంపెని యొక్క బిజినెస్ పెరుగుతుందని, విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచవచ్చు అని తద్వారా కంపెనికి మంచి పేరు వస్తుదని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సింగరేణి సంస్థ కుడా సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ జాగృత్ పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. డిజీఎం (ఐ.టి) కార్పోరేట్ గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ సైబర్ హైజిన్ కు సంబందించి ప్రతి ఒక్కరు కూడా తప్పని సరిగా వ్యక్తిగత వివరాలను అత్యంగా గోప్యంగా ఉంచాలని, కంప్యుటర్ లలో కాని స్మార్ట్ ఫోన్ లలో తప్పని సరిగా యాంటి వైరస్ ద్వారా ప్రొటెక్ట్ చేసుకోవాలని, అపరిచిత కాల్స్, లింక్ లు , మెసేజ్ లకు ఎటువంటి సమాదానం ఇవ్వవద్దని సూచించారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో, సైబర్ పరిశుభ్రత కూడా చాల ముఖ్యమని, సైబర్ అటాక్ లు జరుగకుండా ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందార్, ఎఐటియుసి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్.ఓ. టు జియం చంద్రశేఖర్, డి.జిఎం (ఐ.టి) కార్పోరేట్. యన్ శ్రీనివాస్, ఐ.టి మేనేజర్ నానపెర్నాన్ వీస్, ఎజంట్స్ యల్ రమేష్, పివో రమేష్ బాబు, ఎసియంవో డాక్టర్ అంబిక, ఏరియా ఇంజనీర్ రామ్ మోహన్ రావు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, లా అధికారి అఫ్రిన్ సుల్తన, ఐ.టి మేనేజర్ రాజేష్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్ మరియు ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భోగ సతీష్ ను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలి


- ఇదే పనితీరుతో రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలి
- ఓసిపి 1 పిఒ జింగిటి రాజశేఖర్
- టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి
- సింగరేణి సీనియర్ సహాయకులు భోగ సతీష్ కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:

భోగ సతీష్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి ఓ సి వన్ ప్రాజెక్టు ఆఫీసర్ జంగిటి రాజశేఖర్,టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి అన్నారు.సింగరేణి ఆర్జి3 ఓసీ1 కార్యాలయ సీనియర్ సహాయకులు బోగ సతీష్ ఇటీవల ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో కరీంనగర్ లోని చేనేత మరియు జౌళి శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకమై సింగరేణి ఉద్యోగాన్ని వదిలి వెళ్లుచున్న సందర్భంగా సోమవారం తోటి క్లరికల్ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఓసి1 ప్రాజెక్టు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పూలమాల, టవల్, చేనేత కండువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు, జ్ఞాపికలు, స్వీటు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు జింగిటి రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కార్యాలయంలో భోగ సతీష్ నిగర్విగా, కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని, సిన్సియారిటీని కొనియాడుతూ సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగానికి పట్టుదలతో ప్రయత్నించి గ్రూప్2 అధికారిగా ఎన్నికైన తీరును అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. వారింకా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భోగ సతీష్ మాట్లాడుతూ తాను సింగరేణికి వచ్చేటప్పటికి ఇక్కడి వాతావరణాన్ని ఊహించలేదని, ఆత్మీయంగా ఆహ్వానించి తనకు సహకరించిన సింగరేణి సంస్థ, అధికారులు, తోటి ఉద్యోగులను ఎప్పటికీ మరువనని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు, మూర్తి, అఖిల్ అలీ, ప్రశాంత్, రామకృష్ణ, రాజు, పోతరాజు రవి, ఫణింద్ర, నబి, కిరణ్, శంకర్, సమత, దామోదర్ రావు, కొలిపాక సారయ్య, నవ్య, రణధీర్ రెడ్డి, రాజశేఖర్, రోహిణి లతోపాటు క్లరికల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రచయిత అందెశ్రీ కన్నుమూత



ఓదెల /పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)

ప్రముఖ కవి రచయిత అందెశ్రీ కన్నుమూశారు. సోమవారం తెల్లవారు జామున హైదరాబాద్ లాలాగూడ లోని తన నివాసంలో ఆదివారం రాత్రి అస్వస్థతకు గురి కాగా దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన ఆయన్ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందు తూ ఆయన ఈరోజు ఉదయం 7:30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అందెశ్రీ మరణంతో సాహితీ లోకం కన్నీటి సంద్రంలో మునిగిపోయింది.అందెశ్రీ 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభిం చారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. అందెశ్రీ పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. ఆయన కళ తో తెలంగాణ ఉద్యమం సేద్యానికి అక్షరం విత్తనాలు చల్లారు జయ జయహే తెలంగాణ జననీ జయకేతనమంటూ జాతిని జాగృతి పరిచే గీత ఆలాపనతో అనునిత్యం తెలంగాణ పారాయణంతో ఉద్యమ శక్తులకు తిరుగుబాటు ఆయుధాలను అందించిన అక్షరం వీరుడు అందెశ్రీ.తుటాలాంటి మాటల పుట్ట కదిలిస్తే సమాజం లో లోపాలను కడిగిపారేసే కందిరీగలు తిట్టే దుర్మార్గాన్ని దునమాడే మాటల మాంత్రిక మరాఠీ ఎగిసే సెలయేరుల దునికే జలపాతంలా తనలో సుడులు తిరిగే కవి ప్రవాహాలు ఆసామినైన భూస్వామి నాయన పాలించే ఏ సామినైన ఎదిరించే దిక్కారం మండే భాస్వరం దుర్మార్గపు పాలనపై గలమెత్తిన తిరుగుబాటు స్వరం పాట పలికే అందశ్రీ నేడు కనుమరుగయ్యాడు చదువు లేకపోయినా తన నోటి నుండి జాలువారిన తెలంగాణ ఉద్యమ గీతం ప్రజల హృదయ గీతం అమరుల అంజలి గేయం జాతి చేతికి అందిన మారణాయుధం అందెశ్రీ అందించిన అసలైన తెలంగాణ జాతీయ గీతం అస్తిత్వం ఆత్మగౌరవాల తెలంగాణ కుటుంబం పాలకుల చేత చిక్కి అమరులను అసురులుగా మార్చి ఉద్యమ శక్తులను నిర్వీర్యం శక్తులుగా పరిగణించిన కవులు కళాకారులను అమ్ముడు పోయే వీధి బాగోతపు గాళ్లు గా. మలిచే ప్రయత్నించిన దరిద్రపుగొట్టు పాలనను ప్రశ్నించిన కళా సాయిధ పోరాట యోధుడు అందెశ్రీ తనను అవమానించి ప్రక్కకు తొలగించిన ఆయన రాసిన ప్రజా అంగీకార గీతం తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారు. ఉద్యమ పాటలతో అందెశ్రీకి ప్రత్యేక గుర్తింపు లభించింది. అందెశ్రీ రాసిన ‘జయ జయహే తెలంగాణ’ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే.అందెశ్రీకి ముగ్గురు కుమార్తులు, కుమారుడు ఉన్నారు. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు’ అనే గీతంతో ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్శిటీ నుంచి అందెశ్రీకి గౌరవ డాక్టరేట్ లభించింది. 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం లభించింది. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది. అలాంటి కళా యోధుడు కనుమరుగయ్యాడంటే ఏ వ్యక్తి కూడా నమ్మలేకపోయారు అదే అందెశ్రీ మృతికి ఘనమైన నివాళులు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609